# ఒక్క ఫోన్ కాల్ చాలు



సమస్యలు చెప్పుకోవటాకి జిల్లా కేంద్రానికి రావక్కర్లేదు

ఎస్‌పి నారాయణరెడ్డి భరోసా

డయల్ యువర్ ఎస్‌పి కార్యక్రమానికి శ్రీకారం



ఎస్‌పి నారాయణరెడ్డి

పోకిరీల గోల భరించలేకపోతున్నాం

భద్రత లేకుండా పోతోంది

మాడిఫైడ్ సైలెన్సర్లతో భయభ్రాంతులు


డయల్ యువర్ ఎస్‌పికి మహిళా బాధితుల ఫిర్యాదు

తక్షణం చర్యలు తీసుకుంటామని ఎస్‌పి హామీ

4

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త





## జనావాసాల మధ్య మద్యం షాపులా!

తక్షణం తొలగించండి : ఎక్సైజ్ సిఐకి ఫిర్యాదు

2

## ప్రాణం మీదకు తెచ్చిన నిర్లక్ష్యం

### డిజిటల్ ప్యానెల్ బోర్డు ఇన్వర్టర్ తగిలి టెన్త్ విద్యార్థినికి కరెంట్ షాక్ - ఆసుపత్రికి తరలింపు

### తప్పిన ప్రమాదం - వైరింగ్ పనులు పూర్తి కాకపోవడమే కారణం?

**పెద్దేముల్, నవంబరు 17, ప్రభాతవార్త :** పెద్దేముల్ మండలం మంబాపూర్‌లోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థి శ్రావణికి పాఠశాలలో సోమవారం ఉదయం అనుకోని ప్రమాదం తప్పింది. తరగతి గదిలో ఏర్పాటు చేసిన డిజిటల్ ఫ్యానెల్ బోర్డు ఇన్వర్టర్ దగ్గర విద్యార్థి శ్రావణికి అకస్మాత్తుగా విద్యుత్ షాక్ తగలడంతో వెంటనే పరిస్థితి గమనించిన ఉపాధ్యాయులు బాలికను చికిత్స నిమిత్తం తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు తెలిసింది. అయితే, ఈ విషయంపై జిల్లా విద్యాధికారి రేణుకాదేవి మాట్లాడుతూ.. జిల్లాలో మిగతా 2లో




మంబాపూం జెడ్పిహెచ్ పాఠశాల (ఇన్‌సెట్) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని

# పట్టపగలే.. సర్కారీ రోడ్డు ధ్వంసం

మరమ్మతులు చేయటం లేదని ప్రభుత్వంపై వినూత్న నిరసన

తమ కాలనీ నుంచి ఇతర వాహనాలు వెళ్లేందుకు వీల్లేదంటూ ఆగ్రహం

జెసిబితో తవ్వించేసిన ఎంఐఎం కార్యకర్తలు

ఎంఐఎం నేతలపై బిజెపి ఫిర్యాదు- ఎఫ్ఐఆర్ నమోదు

ఫిర్యాదు చేయించారన్న అక్కసుతో బిఆర్ఎస్ మైనార్టీ నేతపై దాడి

సమస్యల పరిష్కారం కోసం అధికారులపై ఒత్తిడి చేయడం.. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం.. విసిగి వేసారితే శాంతియుత పద్ధతిలో నిరసన తెలిపి పాలకుల మెడలు వంచేలా పోరాటం చేయటం సహజంగా చూస్తూ ఉంటాం.. కానీ వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపాల్టీలో కొంతమంది హద్దులు దాటి విధ్వంసానికి పాల్పడటం సంచలనమైంది. మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో రాయల్ కాంటా నుంచి భవానీనగర్‌కు వెళ్లే మార్గంలో ఇటీవలే నిర్మించిన సిసి రోడ్డు గుంతలు పడటంతో వాటిని పూడ్చాలని కౌన్సిలర్ పట్లోళ్ల రత్నమాల, ఆమె భర్త నర్సింహులు అధికారులను కోరుతూనే ఉన్నారు. నిధులు మంజూరు చేసి దిద్దుబాటు చర్యలు తీసుకోవటంలేదని స్థానికులు కొంతమంది ప్రభుత్వంపై పగ పెంచుకున్నారు. అభివృద్ధికి నోచుకోని తమ కాలనీ రహదారి నుంచి ఇతర ప్రాంత వాసులు ఎవరూ వెళ్లటానికి వీల్లేదంటూ అర్థంలేని కోపాన్ని ప్రదర్శించారు. ప్రజల సొమ్ముతోనే ప్రభుత్వాలు అభివృద్ధి పనులు చేస్తాయన్న విషయాన్ని క్షణికావేశంలో విస్మరించారు. కాస్తోకూస్తో బాగున్న రహదారిని ఎందుకూ పనికి రాకుండా తవ్వేశారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బిజెపి నేతలు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ యువ నాయకుడు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబరు 17, ప్రభాతవార్త :** ప్రజల సౌకర్యార్థం వేసిన రోడ్డును కొంతమంది ధ్వంసం చేశారు. పట్టపగలే జెసిబితో తవ్వేశారు. రెండేళ్లుగా కొత్త రోడ్డు వేయాలని కోరినా పాలకులు పట్టించుకోలేదని వారు మండిపడ్డారు. అందుకు నిరసనగా తమ కాలనీ మీదుగా ఇతర వాహనాలు వెళ్లేందుకు వీల్లేదంటూ ఏకంగా రోడ్డునే తవ్వేశారు. అడ్డుకునేందుకు వెళ్లిన తాజా మాజీ కౌన్సిలర్‌పై దాడికి యత్నించారు. ఈ సంఘటన తాండూరు పట్టణంలో చోటు చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో రాయల్ కాంటా నుంచి భవానీనగర్‌కు వెళ్లే మార్గంలో కొంతకాలం క్రితం సిసి రోడ్డు నిర్మించారు. ఇటీవల పలుచోట్ల గుంతలు పడ్డాయి. రోడ్డు బాగు చేయాలని స్థానిక కౌన్సిలర్ పట్లోళ్ల రత్నమాల, ఆమె భర్త నర్సింహులు, మున్సిపల్ అధికారులను కోరారు. రోడ్డు మరమ్మతుకు నిధులు మంజూరు చేయలేదంటూ జెసిబి సహాయంతో తవ్వేశారు. అడ్డుకున్న పట్లోళ్ల నర్సింహులుపై దాడికి యత్నించారు. దాంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో అధికారులు అటువైపు రాలేకపోయారు. సమాచారం తెలుసుకున్న బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, రజనీకాంత్, అంతారం కిరణ్ తదితరులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంఐఎం పార్టీకి చెందిన అజహార్, నూర్, జావేద్ తదితరులు రోడ్డు ధ్వంసంలో ప్రధాన పాత్ర పోషించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణ స్టేషన్ హౌజ్ అధికారి సంతోష్‌కుమార్ వారిపై కేసు నమోదు చేశారు. ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం చట్ట విరుద్ధమని, అజహార్, నూర్, జావేద్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపారు. ఇలా ఉండగా బిజెపి నాయకుల చేత ఫిర్యాదు ఇప్పించారంటూ బిఆర్ఎస్ యువనాయకుడు ఇంతియాజ్ బాబాపై దాడి జరిగింది. రోడ్డు ధ్వంసం చేసినందుకు తమను కేసుల్లో ఇరికించాలని బిజెపితో లోపాయికారిగా వ్యవహరించారంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని ఓ మెడికల్ హాలులో ఇంతియాజ్ ఉన్నాడని సమాచారం తెలుసుకున్న పలువురు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన ఇంతియాజ్ పోలీసులను ఆశ్రయించాడు. వెంటనే అతన్ని తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకు తరలించారు. తనపై దాడికి పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించాలని ఇంతియాజ్ కోరారు. ఈ సంఘటనపై కూడా కేసు నమోదు చేస్తామని ఇన్‌స్పెక్టర్ సంతోష్ తెలిపారు. మరోవైపు రోడ్డు ధ్వంస సంఘటనపై ఇంకా మున్సిపల్ అధికారులు స్పందించలేదు. ఎలాంటి ఫిర్యాదు కూడా ఇవ్వలేదని తెలిసింది.



జెసిబితో రోడ్డు ధ్వంసం చేస్తున్న దృశ్యం

## ఐరన్‌బాక్స్‌లో గోల్డ్ బిస్కెట్లు!

### శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా పట్టుబడుతున్న బంగారం

### షార్జా నుంచి వచ్చిన ఇద్దరు అరెస్ట్

### రూ.1.55 కోట్ల విలువజేసే కిలో 119 గ్రాముల బంగారం సీజ్

**రంగారెడ్డి అర్బన్, నవంబరు 17, ప్రభాతవార్త:** గుట్టు చప్పుడు కాకుండా విదేశాల నుండి అక్రమంగా బంగారాన్ని తరలిస్తూ డిఆర్ఐ అధికారులకు పట్టుబడ్డ ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. డిఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం విదేశాల నుండి అక్రమంగా బంగారాన్ని తరలిస్తున్నారు నా పక్క సమాచారంతో డిఆర్ఐ అధికారులు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం అర్ధరాత్రి నుండి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడంతో షార్జా నుంచి వచ్చిన ఓ ప్రయాణికుని పై అనుమానం వచ్చి అతని ఎయిర్పోర్ట్ లోనే హోటల్ లో అదుపులోకి తీసుకొని అతని లగేజీని మిగతా 2లో

## బోనస్ లేదు..రుణమాఫీ లేదు

### ప్రజావాణిలో అన్నదాతల ఆవేదన

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం వినతులు

జనావాసాలలో సెల్‌టవర్ వద్దని బాధితుల ఆందోళన

పోచారం మున్సిపాల్టీ పరిధిలో డ్రైనేజీ మురికి నీరుతో పంట పొలాలు దెబ్బతింటున్నాయని రైతుల నిరసన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 17, ప్రభాతవార్త :** కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో సమస్యలు వెల్లువెత్తాయి. కలెక్టరేట్‌కు జిల్లా వ్యాప్తంగా తమ సమస్యలు విన్నవించు కోవటానికి భారీ సంఖ్యలో ప్రజలు ప్రజావాణికి తరలివచ్చారు. రెవెన్యూ, వ్యవసాయశాఖ, మున్సిపల్‌శాఖలకు, డబుల్‌బెడ్‌రూమ్ హౌజింగ్ శాఖలకు సంబంధించి ప్రజలు, రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం, అదే విధంగా మరి కొందరు పేదలు డబల్‌బెడ్ రూమ్‌ల కోసం, వివిధ సమస్యల పరిష్కారం కోసం ధరఖాస్తులు చేసుకోవటానికి తరలివచ్చారు. సోమవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ ప్రజావాణిలో తమ సమస్యలను కలెక్టర్‌కు, అదనపు కలెక్టర్లకు విన్నవించటానికి ప్రజలు రావటం జరిగింది. ప్రజావాణిలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు ప్రజల నుంచి ధరఖాస్తులను, ఫిర్యాదులను, వినపత్రాలను స్వీకరించటం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి ప్రజావాణిలో 109 దరఖాస్తులు, ఫిర్యాదులు, వినతిపత్రాలు వివిధ సమస్యలపై అందినట్లు తెలిపారు. ప్రజావాణిలో అందిన సమస్యలను పరిష్కరించటానికి ధరఖాస్తులను, ఫిర్యాదులను, వినతిపత్రాలను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్‌రెడ్డిలు ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు ప్రజావాణి సమస్యలను పరిష్కరించటానికి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి పరిష్కరించాలని వారు సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి పట్ల ప్రజలకు నమ్మకం కలుగాలని, ధరఖాస్తులకు, ఫిర్యాదులకు స్పందన ఉండేలా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రజావాణిలో జిల్లా రైతులకు మిగతా 2లో



సన్నవడ్లకు బోనస్ ఇవ్వాలని జిల్లా రైతు సమాఖ్య అధ్యక్షులు ఎం.సంజీవరెడ్డితో కలిసి అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

## రౌడీలూ రాంగ్ రూట్ వద్దు!



రౌడీ షీటర్లతో మాట్లాడుతున్న డిసిపి కోటిరెడ్డి

మాట వినకపోతే వదిలేప్రసక్తి లేదు

గతంలో చేసిన తప్పులు మళ్లీ చేయకండి

రౌడీ షీటర్లకు డిసిపి వార్నింగ్

**మేడ్చల్, నవంబరు 17, ప్రభాతవార్త :** మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌ను సోమవారం మేడ్చల్ డిసిపి కోఠిరెడ్డి, ఎసిపి శంకర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ సీఐ సత్యనారాయణ సమన్వయంతో స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను సమావేశపరిచి కౌన్సెలింగ్ నిర్వహించారు. డిసిపి రౌడీ షీటర్లను ఒక్కొక్కరిగా క్లాస్ తీసుకున్నారు. ప్రవర్తనలో మార్పు అవసరం, గతంలో చేసిన తప్పులు పునరావృతం కాకూడదని స్పష్టంగా సూచించారు. చట్టానికి విరుద్ధంగా నడుస్తే పోలీస్ శాఖ ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని, కుటుంబం, భవిష్యత్తు కోసం ఇప్పుడే మార్పు తెచ్చుకోవాలని తెలిపారు. ప్రవర్తనలో మంచి మార్పు చూపినవారికి పోలీసులు ఎల్లవేళలా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన కీలకంగా పేర్కొన్నారు. ఏసీపీ మాట్లాడుతూ, అనవసర గొడవలు, గ్యాంగ్ చర్యలు, భయభ్రాంతులు సృష్టించే అలవాట్లు పూర్తిగా మానేయాలని సూచించారు. సాంఘిక వాతావరణం చెడగొట్టే చర్యలు చేస్తే ఇకపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ ఇకపై ఏవైనా క్రిమినల్ కార్యకలాపాల్లో కనిపిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ వెంకట గోపాల్

## బెదిరింపులకు భయపడం

నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందే

అభివృద్ధిని అడ్డుకుంటున్న వారెవ్వరూ తప్పించుకోలేరు

మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్

**మేడ్చల్, నవంబరు 17. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి పురపాలక పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని, ఒత్తిడులు తెచ్చి అక్రమాలకు వత్తాసు పలుకుతున్నవారిపై కూడా చర్యలు తప్పవని మున్సిపల్ మిగతా 2లో

## రక్షకులే భక్షకులకు ఊతమిస్తే ఎలా?

ఆగపల్లి రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూములు స్వాహా


రియల్ వెంచర్ల కోసం రహదారులు, పార్కింగ్‌ల నిర్మాణం

ప్రజల ఫిర్యాదుతో తూతూ మంత్రంగా సర్వే..

సర్కారు వారి బోర్డు పీకేసి మరీ ఆక్రమణలు కొనసాగిస్తున్నారు

ప్రజావాణిలో భూముల పరిరక్షణ కమిటీ నేత ఫిర్యాదు

**రంగారెడ్డి, నవంబరు 17, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం, ఆగపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి కబ్జా చేసి వెంచర్ వేస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవటంలేదని భూముల పరిరక్షణ కమిటీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు మచ్చజంగయ్య ప్రశ్నించారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆగపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 191లో ఎ 222 గుంటల ప్రభుత్వ భూమి ఉందిని, ఎస్.ఆర్ గ్రూప్ రియల్ ఏస్టేట్ సంస్థ ఆక్రమించి వెంచర్‌కి రోడ్డు నిర్మాణం చేసిందని వివరించారు. సర్వే నెంబర్ 187లో ఎ 3310 గుంటల ప్రభుత్వ భూమిలో కూడా ఎస్.ఆర్.గ్రూప్ రియల్ ఎస్టేట్ సంస్థ దాదాపు 400 ఎకరాలకు పైగా కబ్జా చేసి వాళ్ళ వెంచర్‌కి పార్కింగ్ స్థలాన్ని కేటాయించుకున్నారని చెప్పారు. పై విషయానుసారమై గతంలో రెవెన్యూ అధికారులకు ఎన్నో ఫిర్యాదులు అందాయని.. అయినా తూతూ మంత్రంగా రెండు రోజులు సర్వే చేసి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి బోర్డు నాటించి చేతులు మిగతా 2లో



కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేస్తున్న జంగయ్య




జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

## ఇక జాతీయ స్థాయిలో ఫైట్

### పరుగు పందెం,డిస్కత్రో రాష్ట్ర స్థాయి పోటీలో యాలాల జడ్‌పి హెచ్ఎస్ విద్యార్థుల విజయకేతనం

**యాలాల నవంబరు 17, ప్రభాతవార్త :** క్రమశిక్షణ, పట్టుదల, సాధించాలనే తపన ఉంటే సాధించేది ఏమి లేదని నిరూపించారు యాలాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు, గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు అరకొర సౌకర్యాల మధ్య క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎదిగారు. అకుంఠిత దీక్షాదక్షలతో ఉపాధ్యాయుల మార్గదర్శకంతో మొక్కవోని ఆత్మ విశ్వాసంతో రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభను చాటి తమ పాఠశాల పేరును జాతీయ స్థాయికి తీసుకు మిగతా 2లో

## రాజశేఖర్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి


రాజశేఖర్ అంతిమయాత్రలో పాల్గొన్న దళిత ప్రజాసంఘాల నాయకులు

**షాద్‌నగర్, నవంబరు 17, ప్రభాతవార్త :**రాజ శేఖర్ అంతిమ యాత్ర లో పాల్గొన్న షాద్ నగర్ కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు కరోల్ల సురేందర్ , నేతలు జాంగారి రవి, సింగపాగ అనిల్ కుమార్, ఫరూఖ్ నగర్ మండల పరిధిలోనిఎల్లంపల్లి గ్రామానికి చెందిన రాజ శేఖర్ అతని తమ్ముడు చంద్రశేఖర్ అదే గ్రామానికి చెందిన బీసీ అమ్మాయిని కులాంతర వివాహం చేసుకున్నాడని అమ్మాయి తండ్రి కావలి వెంకటేష్ ఇంకా గుర్తుతెలియని వ్యక్తులు రాజ శేఖర్ ను హత్య చేసి పెట్రోల్ పోసి నిప్పటించారు కుల అహంకారం తో దళిత యువకున్ని హత్య చేసిన వెంకటేష్ మరియు మిగతా వారిని వెంటనే అరెస్ట్ చేయడంతో ,పాటు బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు ఈ సందర్బంగా రాజ శేఖర్ అంతిమ యాత్ర లో పాల్గొని రాజశేఖర్ తండ్రి ఎర్ర మల్లేష్ ని షాద్ నగర్ దళిత నేతలు కరోళ్ళ సురేందర్ ,జాం గారి రవి, సింగ పాగ అనిల్ కుమార్ పరామర్శించి ఓదార్చారుకుల అహంకారం తో దళిత యువకున్ని దారుణ హత్య చేసిన దోషులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షి ంచాలని పోలీసులను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నేతలు నేదునూరి శ్రీను, శేఖర్, ప్రవీణ్,వంగూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం మీదకు తెచ్చిన నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

171 ప్రభుత్వ పాఠశాలకు డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 11 పాఠశాలల్లో వైరింగ్ చేయడం లేదని తెలిపారు. మంబాపూర్ పాఠశాలలో జరిగిన సంఘటన ఏ పాఠశాలలో జరగకుండా చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మరోవైపు ఈ ఘటనపై పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సంఘటనపై విచారణ జరిపి భద్రతా చర్యలు మరింత పటిష్టం చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## బోనస్ లేదు.. రుణమాఫీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి యాసంగి పంటకు సంబంధించి ప్రభుత్వం సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామని చెప్పి ఇంత వరకు రైతులకు చెల్లించలేదని వెంటనే ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రైతులకు అందాల్సిన బోనస్ అదే విధంగా చూడాలని జిల్లా రైతు సమాఖ్య అధ్యక్షులు ఎం.సంజీవరెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసి కోరారు. అదే విధంగా రుణమాఫీ కూడ రూ.2లక్షలు చాలా మంది రైతులకు అందలేదని రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఆర్టీఎం నెంబరు 567 జిఓ ప్రకారం బ్యాంకులో 12డిసెంబరు2018నుంచి 9డిసెంబరు2023 వరకు రుణాలు పొందిన రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగ జిల్లాలో చాలా మందికి రుణమాఫీ రాలేదని ఆయన జిల్లా అదనపు కలెక్టర్‌కు వివరించారు. వెంటనే రైతులకు వరిధాన్యం సన్నవడ్లకు సంబంధించి బోనస్ రూపాయలు అందించాలని, అదే విధంగ రుణమాఫీ అర్హులైన రైతులందరికి అందేలా వర్తించేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మేడ్చల్ మున్సిపాల్టీ పరిధిలో ప్రజలు నివసిస్తున్న జనావాసాల్లో సెల్‌టవర్‌ను ఏర్పాటు చేస్తున్నారని వెంటనే దాన్ని అడ్డుకోవాలని ఆ కాలనీవాసులు, బాధితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేసి కోరారు. జిల్లా వ్యాప్తంగ పలు ప్రాంతాల నుంచి పేదలు విచ్చేసి డబుల్‌బెడ్‌రూమ్‌లు మంజూరు చేయాలని వినతిపత్రాలను అందజేశారు. కీసర మండలంలోని నాగారం గ్రామంలో సర్వేనెంబర్లు 84/2,85/2,86/2,87/2గల భూమిలో 2009సంవత్సరంలో నాటి ఎంపి సర్వే సత్యనారాయణ 330మందికి 60గజాల చొప్పున ప్రభుత్వం పేదలకు ఇళ్లపట్టాలు ఇప్పించారని, ఏళ్ల తరబడిగా పొజిషన్ చూపాలని సమస్యను పరిష్కరించాలని కోరినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని, ఇకనైనా నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన ఇళ్లపట్టాలు ఉన్న వారికి కనీసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా స్పందించి ఇళ్ల పట్టాలు ఉన్న వారికి పొజిషన్ చూపించాలని లబ్దిదారులుగ ఉన్న బాధితులు కోరారు.

## ఐరన్ బాక్సులో గోల్డ్ బిస్కెట్లు

(మొదటి పేజీ తరువాయి)

తనిఖీలు నిర్వహించగా అలాగేజీలో ఐరన్ బాక్స్‌లో బంగారం ఉన్నట్లు గుర్తించారు. అతని అరెస్టు చేసి ఐరన్ బాక్స్ లో ఉన్న బంగార బిస్కెట్లను డిఆర్ఐ అధికారులు బయటికి తీశారు. ప్రయాణికుడి నుండి 1 కోటి 55 లక్షల విలువచేసే 1 కిలో 119 గ్రాములలు కలిగి (11) బంగారాన్ని బిస్కెట్లను డిఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకొని ఇతనికి సహకరించిన మరో వ్యక్తిని కూడా అరెస్టు చేశారు ఈ కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారిపై కస్టమ్స్ చట్టం 1962 లోని సెక్షన్ 110 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రక్షకులే భక్షకులకు ఊతం ఇస్తే ఎలా?

(మొదటి పేజీ తరువాయి)

దులుపుకున్నారని తెలిపారు. బోర్డును ఎస్.ఆర్.గ్రూప్ రియల్ ఏస్టేట్ సంస్థ తొలగించి యధావిధిగా ప్రభుత్వ స్థలం నుండి రోడ్డు నిర్మాణం చేపట్టిందన్నారు. అలాగే ఎలాంటి ఉపయోగం లేని పల్లె ప్రకృతి వనానికి ప్రభుత్వ భూమి నుండి రాత్రి సమయంలో బిటి రోడ్డు వేసి ప్రభుత్వ భూమిని ఆక్రమించారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులే భూ కబ్జాదారులకు మద్దతు ఇస్తు వందల కోట్ల ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగపరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని మచ్చజంగయ్య వినతిపత్రం అందించారు.

## ఇక జాతీయ స్థాయిలో ఫైట్

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లారు. యాలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శివకుమార్, సాయిచరణ్‌లు. ఈ నెల 15,16వ తేదీల్లో హైద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ క్రీడల పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో యాలాల మండల కేంద్రానికి చెందిన ఉన్నత పాఠశాల నుంచి 5గురు విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 14 బాలుర డిస్కస్‌త్రో విభాగం పోటీల్లో పాఠశాలకు చెందిన వి.శివకుమార్ 38.75 మీటర్స్ వేసి ప్రథమ స్థానం సాధించి జాతీయ స్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు.అదేవిధంగా అండర్ 17బాలుర 3000వేల మీటర్ల పరుగు పందెంలో సాయిచరణ్ ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక య్యారు. వీరిరువురు త్వరలో జరిగే అఖిలభారత క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు.ఈ సందర్భంగ పాఠశాలలో ఉపాధ్యాయులు,పేరెంట్స్,తోటి విద్యార్థులు వీరిని ఘనంగాసన్మానించారు.ఈ సందర్భంగ పాఠశాల ప్రదానోపాధ్యాయులు గాజుల సిద్రామేశ్వర్ మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి క్రీడల్లో రాణించి జాతీయ స్థాయి క్రీడాపోటీలకు ఎంపిక కావడం గరవ్వకారణమన్నారు.విద్యార్థుల శ్రమకు తగ్గ ఫలితం దక్కడం సంతోషకరమన్నారు.అరకొర సౌకర్యాల మధ్య పిల్లలు జాతీయ స్థాయికి దూసుకెళ్లడం గర్వంగా ఉందని ఆయన కొనియాడారు.క్రీడల్లో తమ విదార్థులు రాణించడంలో పాఠశాల పిడి రాజశేఖర్ చేసిన కృషిని పాఠశాల ఉపాధ్యాయ బందంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృంద రవీందర్‌రెడ్డి,శ్రీనివాస్,రవీంద్రనాథ్,అర్చనలతో పాటు పిల్లల తల్లిదండ్రులు వెంకటయ్య,గోర్యానాయక్ తదితరులు పాల్టొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కు సన్మానం

**ఘట్‌కేసర్, నవంబరు 17, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన ఉప ఎన్నికలో జూబ్లీహిల్స్ శాసనసభ్యులుగా ఎన్నికైన వల్లాల నవీన్‌యాదవ్‌ను సోమవారం ఘట్‌కేసర్ మున్సిపల్ నాయకులు కలిశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ నివాసానికి వెళ్లి ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజానీకానికి సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతారని పేర్కొన్నారు. మున్సిపల్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్, సేవాదళ్ అధ్యక్షులు రాజారత్నం పాల్గొన్నారు.


## బెదిరింపులకు భయపడం

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ ఆర్. వెంకటగోపాల్ స్పష్టం చేశారు. సోమవారం పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పురపాలక అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే సహించబోమని అన్నారు. అయోధ్య చౌరస్తా నుండి గుండ్లపోచంపల్లి శివారులోని 44వ జాతీయ రహదారి వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని కమిషనర్ తెలిపారు. ఈ రహదారి విస్తరణతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, వ్యాపార, గృహ ప్రాంతాలకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యవేక్షణలో పురపాలకంలోని అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, ఈ ప్రాంతాన్ని ఆదర్శ పురపాలకంగా అభివృద్ధి చేయడానికి ప్రజల సహకారం అత్యంత కీలకమని అన్నారు. పురపాలక పరిధిలో మురుగు కాలువల నిర్మాణం, ఎస్టీపీల ఏర్పాటు, సీసీ రహదారుల పనులు దశలవారీగా జరుగుతున్నాయని వివరించారు. ప్రజా సేవల్లో పారదర్శకతకు ఎలాంటి విఘాతం కలగకుండా సిటిజన్ చార్ట్ ప్రకారం సేవలు అందించేందుకు అన్ని విభాగాలు పని చేయాల్సిన అవసరాన్ని కమిషనర్ స్పష్టం చేశారు. ఎవరైనా అవినీతికి పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల పనులు చేయకుండా ఎవరైనా ఇబ్బంది పెడితే మా దృష్టికి తీసుకువస్తే వెంటనే తగిన చర్య తీసుకుంటాం అని పేర్కొన్నారు. పురపాలక పరిధిలో సేకరించవలసిన రూ.16.13 కోట్ల పన్నుల్లో 49 శాతం ఇప్పటికే వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. వసూలైన నిధులను అభివృద్ధి పనులకే వినియోగిస్తామని, పన్నులు చెల్లించి పురపాలక అభివృద్ధికి తోడ్పడుతున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బాలుర, బాలికల వసతి గృహాలు అధికంగా ఉన్న నేపథ్యంలో, హాస్టల్ నిర్వాహకులు తమ దగ్గర ఉన్న విద్యార్థుల జాబితాను పూర్తిగా నమోదు చేసుకుని వారి కదలికలను పర్యవేక్షి ంచాలని కమిషనర్ సూచించారు. అనుమానాస్పదంగా ఉన్న విద్యార్థుల వివరాలు తల్లిదండ్రులకు, అవసరమైతే పోలీసులకు తెలియజేయడం బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. జీ ప్లస్ 2 అనుమతి తీసుకుని అదనపు అంతస్తులు నిర్మించి వాణిజ్య వ్యాపారాలు నిర్వహిస్తున్న భవన యజమానులపై ప్రత్యేక దృష్టి సారించామని, అలాంటి భవనాల పూర్తి జాబితా సేకరించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ అనుమతి లేకుండా నడుస్తున్న భవనాలు, వాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలు, హాస్టళ్లపై కఠిన చర్యలు తీసుకునేందుకు కూడా సిద్ధమవుతున్నామని తెలియజేశారు.

## గూడు,నీడలేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఓ వరం

**మహేశ్వరం, నవంబరు 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ,అబివృద్ధి కార్యక్రమాల అమలు తీరును మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి(కేఎల్ఆర్) సోమవారం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ బాసవ్ గూడ తండా, మహేశ్వరం మండలంలోని నాగారం గ్రామ పంచాయతీ,పడమటితండాలో, కందుకూరు పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనితీరును ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకుంటున్న గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల కుటుంబాల వారీతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపు వంటి వాటిపై ఆయన వారితో చర్చించారు. ఇక ఇందిరమ్మ ఇండ్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గత శాసన సభ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా ఆరు గ్యారంటీల కింద అమలు చేస్తున్న మరికొన్ని పథకాల పనితీరును ఆయన అద్యాయనం చేశారు. నాడు ఇందిరాగాంధీ నుంచి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు సైతం ఎవరున్నా కూడా పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అదిక ప్రాదాన్యతనిచ్చిందని కేఎల్ఆర్ గుర్తుచేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతిఏటా 3500 మంది బడుగు, బలహీన వర్గాల వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, కొన్ని సాంకేతిక లోపాల వల్ల ఇళ్ల నిర్మాణాలు, నిధుల కేటాయింపులో కొంతమందికి జాప్యం జరిగినా వాటిని వెనువెంటనే సరిదిద్ది ఆయా కుటుంబాల,


నాగారం గ్రామ పంచాయతీ గిరిజన తండాలో సంక్షేమ, అభివృద్ధి ఫలాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనితీరును అడిగి తెలుసుకుంటున్న కేఎల్ఆర్, తదితరులు.

నియోజకవర్గంలోని అందరికీ ఇందిరమ్మ బిల్లులు వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం, సంబందిత అధికారులు కార్యచరణ రూపొందిస్తున్నారన్నారు. ఇక ఇళ్లు లేని పేద ప్రజలు కొత్తగా దరఖాస్తులు చేసుకుంటున్నవారికి కూడా త్వరలో అంచల వారీగా ఇండ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వల్ల గూడు, నీడలేని పేదలకు పక్కా ఇళ్లు నిర్మించుకునే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని,నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, మండలాల వారీగా సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఇండ్ల నిర్మాణంపై ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప బాస్కర్ రెడ్డి, సరికొండ మల్లేష్ బ్రదర్స్, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణనాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదయ్య, రాజు, వెంకట్ రాంరెడ్డి, శ్రీధర్, విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, అప్జల్, ప్రతాప్‌రెడ్డి, విష్ణు, రమేష్, కృష్ణ తదితరులున్నారు

## పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ వద్ద టెన్షన్..

-పోలీసుల దాడితో బాధితుడి కుటుంబీకుల ఆందోళన
-ఎస్ఐ,కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
-తాండురు రూరల్ సిఐ నగేష్‌కు ఫిర్యాదు

**పెద్దేముల్,నవంబరు 17 ప్రభాతవార్త :** ఓ కేసులో విచారణ కోసం పిలిచి పోలీసులు దాడికి పాల్పడ్డారని పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు ఫిరోజ్ ఆరోపించిన సంగతి తెలిసిందే.ఈ సంధర్భంగా సోమవారం పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ వద్ద టెన్షన్ వాతావరణం ఏర్పడింది.పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన గౌస్ రెండు నెలల క్రితం అతను కౌలుకు తీసుకున్న పొలంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా ఇదే కేసు విషయంపై ఎస్ఐ వేణుకుమార్ విచారణ నిమిత్తం మృతుడు గౌస్ అల్లుడు ఫిరోజ్‌ను ఆదివారంరోజు పోలిస్‌స్టేషన్‌కు పిలిపించారు.విచారణ పేరుతో ఎస్ఐతో పాటు కానిస్టేబుళ్లు తనపై దాడి చేశారని బాధితుడు ఫిరోజ్ ఆరోపించాడు.పోలీసుల దాడిలో గాయాలు కావడంతో ఆధివారం రాత్రి ఫిరోజ్‌ను కుటుంబీకులు తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ఈ నేపథ్యంలో బాధిత వ్యక్తి కుటుంబీకులు మంబాపైర్ గ్రామస్తులు ఆదివారం రాత్రి పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ వద్దకు చురుకొని ఆందోళనకు దిగారు.పెద్దేముల్ ఎస్ఐ వేణు కుమార్ పోలీస్ స్టేషన్‌లో అందుబాటులో లేకపోవడంతో యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి,పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడి నచ్చచెప్పె ప్రయత్నం చేశారు,అయిన వినకపోవడంతో తాండురూ రూరల్ సీఐ నగేష్‌తో ఫోన్‌లో మాట్లాడించి సోమవారం ఉదయం రావాలని సూచించగా పేరోజ్ కుటుంబీకులు,గ్రామస్తులు సోమవారం ఉదయం పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. తాండూర్ రూరల్ సీఐ నగేష్,యాలాల ఎస్ఐ విఠల్‌రెడ్డి,కరణ్ కోట్ ఎస్ఐ రాథోడ్ వినోద్‌లు పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు.పోలీస్‌స్టేషన్ వద్దకు వచ్చిన బాధిత కుటుంబీకులతో మాట్లాడారు. ఫిరోజ్‌పై దాడికి పాల్పడిన ఎస్ఐతో పాటు,కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయిలని బాధితులు డిమాండ్ చేశారు.ఈ సంధర్భంగా తాండూర్ రూరల్ సీఐ నగేష్ మాట్లాడుతూ..ఇట్టి విషయంపై విచారణ జరిపి నిజమని తేలితే ఎస్ఐతో పాటు కానిస్టేబుళ్లపై శాక పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హామి ఇచ్చారు.


పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న బాధితులు

## రిటైల్ మెడికల్ షాపుల యజమానులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

..మేడ్చల్ జోన్‌లో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ డ్రైవ్
..రిటైల్ షాపులను తనిఖీలు చేసిన మేడ్చల్ జోన్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ లక్ష్మినారాయణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 17, ప్రభాతవార్త :** మెడికల్ షాపుల యజమానులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని మేడ్చల్ జోన్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఏడి డాక్టర్ లక్ష్మినారాయణ స్పష్టం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లాలో రిటైల్ మెడికల్ షాపుల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగ పలు షాపుల తనిఖీలు ఆయన ఆధ్వర్యంలో జరిగాయి. జిల్లాలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి పలు రిటైల్ మెడికల్ షాపులను ప్రత్యేకంగా తనిఖీలు చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో రిజిష్టర్డ్ మెడికల్ ప్రాక్టీషినర్స్ ఇచ్చిన చెల్లుబాటు అయ్యే చిట్టి (ప్రిస్క్రిప్షన్) ఆధారంగా మాత్రమే షెడ్యూల్ హెచ్-1 ఔషధాల విక్రయాలు జరుగుతున్నాయా లేదా షెడ్యూల్ హెచ్-1 రిజిష్టర్లు సరిగ్గా నిర్వహిస్తున్నారా లేదా అనే అంశాలను తనిఖీల్లో పరిశీలించటం జరిగిందన్నారు. అదే విధంగ రిజిష్టర్డ్ ఫార్మసిస్ట్ ప్రత్యక్ష పర్యవేక్షణలోనే ప్రిస్క్రిప్షన్ ఔషదాలు ఇస్తున్నారా లేదా అనే విషయాలను దృవీకరణ, సవరించిన జిఎస్‌టి స్లాబ్ రేట్ల ప్రకారం రిటైల్ మెడికల్ షాపులలో ఔషదాల విక్రయాన్ని నిర్వహిస్తున్నారా లేదా అనే అంశాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగ ఉల్లంఘనలు జరిగిన మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని అన్నారు. అన్ని రిటైల్ మెడికల్ షాపుల యజమానులు తప్పనిసరిగా డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం అండ్ నిబంధనలు, సవరించిన జిఎస్‌టి స్లాబ్ రేట్స్‌ను ఖచ్చితంగా పాటించాలని లేకుంటే మాత్రం కఠిన చర్యలు ఉంటాయని మేడ్చల్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఏడి డాక్టర్ లక్ష్మినారాయణ హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీలలో ఆయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లాలో మెడికల్ షాపులను తనిఖీలు చేసిన మేడ్చల్ జోన్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ లక్ష్మినారాయణ దృశ్యం

## ఘనంగా విశ్వశాంతియాగము

### ..అన్నప్రసాద వితరణ

**ఘట్‌కేసర్, నవంబరు 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి దేవాలయంలో సోమవారం 12వ విశ్వశాంతి యాగము ఘనంగా నిర్వహించారు. మాసశివరాత్రి సందర్భంగా అర్చకులు శ్యామ్‌కుమార్, మహేశ్‌కుమార్‌ల మంత్రోచ్చారణాల మధ్య విశ్వశాంతి యాగము నిర్వహించారు. లోకకళ్యార్థం ప్రతి నెలా మాస శివరాత్రి రోజు విశ్వశాంతి యాగము నిర్వహిస్తున్నామని దాతలు సహకరించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ధర్మకర్తలు కంట్లం శ్రీశైలం కోరారు. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఆలయంలో మల్లిఖార్జునస్వామి, భ్రమరాంబికాదేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఎదులాబాద్‌కు చెందిన బత్తిని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి విచ్చేసి అన్నం వడ్డించి అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. ఆలయ ఆవరణలో 21 అడుగుల ఎత్తైన శ్రీవీరహనుమాన్ నల్లరాతి విగ్రహానికి త్వరలో భూమి పూజ చేయనున్నామని దాతలు సహకరించి విరాళాలు అందజేయాలని ధర్మకర్త శ్రీశైలం కోరారు. హనుమాన్ విగ్రహానికి ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి మొదటగా లక్ష రుపాయల విరాళం అందజేయాలని ఆయన తెలిపారు. కార్తీకమాసంలో ఇక్కడ శివలింగానికి నిత్యం అర్చన, అభిషేకం, దీపారాధన తదితర కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, మాజీ ఎంపిటిసి మంకం రవి, మాజీ వార్డుసభ్యులు ఎర్రోళ్ల మురళీ, నాయకులు కంట్లం గౌరీశంకర్, కుక్కనూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


హోమం నిర్వహిస్తున్న ధర్మకర్తలు


అన్నప్రసాద వితరణ ప్రారంభిస్తున్న సుదర్శన్‌రెడ్డి (అన్నదాత బత్తిని శ్రీనివాస్‌గౌడ్)



ఎన్‌ఎఫ్‌సీనగర్ రోడ్డులో పాలఉత్పత్తుల కోల్డు స్టోరేజీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విజయడైరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి

## నాణ్యమైన విజయ పాలఉత్పత్తులను అందిస్తాం

### : గుత్తా అమిత్‌రెడ్డి

**ఘట్‌కేసర్, నవంబరు 17, ప్రభాతవార్త:** ప్రజలకు నాణ్యమైన పాలఉత్పత్తులను అందించి మెరుగైన సేవలు అందిస్తున్నామని విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్ రోడ్డులో సోమవారం ఆయన తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య విజయడైరీ పాల ఉత్పత్తుల కోల్డ్ స్టోరేజీని ప్రారంభించారు. పదివేల లీటర్ల సామర్థ్యం కల్గిన విజయ నాణ్యమైన ఉత్పత్తులను ఘట్‌కేసర్ పరిసర ప్రాంతాల ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఇక్కడ స్టోరేజీ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసందర్భంగా విజయడైరీ చైర్మన్ అమిత్‌రెడ్డి మాట్లాడుతూ ఏలాంటి కల్తీలేని విజయ ఉత్పత్తులను వినియోగించుకొని తెలంగాణ పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించాలని తెలియజేశారు. ఈసందర్భంగా నిర్వహకులు చైర్మన్‌తో పాటు అధికారులను శాలువాతో సన్మానించారు.

ఈకార్యక్రమంలో విజయడైరీ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ కామేష్, డిప్యూటి డైరక్టర్ (అమ్మకాలు) ధన్‌రాజ్, రంగారెడ్డి జిల్లా విజయడైరీ డిప్యూటటి డైరక్టర్ పి.మోహన్‌మురళీ, నల్లగొండ జిల్లా డిప్యూటి డైరక్టర్ జి.ప్రదీప్‌కుమార్, కోల్డ్ స్టోరేజీ యాజమాని వాకిటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్యన మద్యం షాపులా?

### తక్షణం తొలగించాలని స్థానికుల డిమాండ్

**కేశంపేట, నవంబరు 17, ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డులో రోడ్డుపైనే మద్యం దుకాణాలను జనావాసాలకు దూరంగా తరలించాలని బీజేవైఎం అధికార ప్రతినిధి ముల్తంకర్ శివాజీ అన్నారు. సోమవారం కేశంపేట గ్రామస్తులు షాద్ నగర్ ఎక్సైజ్ సీఐ శేఖర్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. కేశంపేట నుండి షాద్ నగర్ వెళ్లే ప్రధాన రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చిన వాహనదారులు రహదారిపై అడ్డదిడ్డంగా వాహనాలను నిలుపుదల చేసి మద్యం సేవించి వాహనాలను నడపడంతో గతంలో చాలామంది ప్రమాదాలకు గురి కావడంతో పాటు చనిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయని తెలిపారు. డిసెంబరు ఒకటవ తేదీ నుండి ప్రారంభమయ్యే కొత్త మద్యం దుకాణాలను జనావాసాలకు దూరంగా తరలించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తాంకార్ శివాజీ తో పాటు కేశంపేట మండల కేంద్రానికి చెందిన గ్రామస్తులు నక్క చంద్ర శేఖర్.శివగౌడ్.శంకర్ చారి.శ్రీనివాస్ చారి.దసరి మహేష్.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

## దళారులను నమ్మి మోసపోవద్దు

**పిఏసిఎస్ చైర్మన్ కనకం, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు**

**కుల్కచర్ల, నవంబరు 17 (ప్రభాతవార్త):** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని డిసిసిబి జిల్లా డైరెక్టర్ పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య,డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని సాల్విడ్ గ్రామంలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రంను రైతులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు ధాన్యం పూర్తిగా ఆరబెట్టి కేంద్రానికి తేవాలన్నారు.ధాన్యం తీసుకొచ్చిన రోజే పూర్తి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. తేమ శాతం పరిశీలించి,ధాన్యం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ శ్రీనివాస్‌రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు సంతోష, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొండయ్య,మండల ప్రధానకార్యదర్శి గోపాల్ నాయక్,మార్కెట్ కమిటి డైరెక్టర్ భరత్‌కుమార్ రెడ్డి, సినియర్ నాయకులు ఆంజనేయులు,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేరుతుంది

**జిల్లేడు చౌదరి గూడెం, నవంబరు 17 (ప్రభాతవార్త):** గ్రామాలలోని ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. సోమవారం జిల్లేడ్ చౌదరిగూడెం మండలం లోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని జిల్లేడ్ ,లచంపేట, గుర్రంపల్లి,ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ నిర్మాణానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గ అభివృద్ధిలో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. ప్రజాపాలనలో ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని నూతన పథకాలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ నాయకులు ఆంజనేయులు, చంద్రబాబు,నీలయ్య ,రామకృష్ణ,నాగేందర్, బుచ్చయ్య, ఎల్లేశ్వర్,సత్తయ్య,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



స్లాబు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

## పారిశుద్ధ్య సిబ్బందికి సబ్బులు వస్తుసామగ్రి పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 17 (ప్రభాతవార్త):** పోచారం మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి కమిషనర్ నిత్యానంద్ సోమవారం సబ్బులు, ఆయిల్ బాటిల్స్, టవల్స్ తదితర వస్తుసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ



పోచారం మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి సబ్బులు, ఆయిల్ పంపిణీ చేస్తున్న కమిషనర్ నిత్యానంద్.

మున్సిపల్‌ను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత పారిశుద్ధ్య సిబ్బందిదేనని అన్నారు. తమకు అప్పగించిన విధులను సక్రమంగా పారిశుద్ధ్య సిబ్బంది నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్‌తో పాటు మున్సిపల్ మేనేజర్, పారిశుద్ధ్య సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా స్కూల్ యాజమాన్యాల సంఘం ఎన్నిక

### అధ్యక్ష కార్యదర్శులుగా వెంకటరెడ్డి, అభిలాష్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబరు 17, ప్రభాతవార్త :** తెలంగాణ గుర్తింపు పొందిన స్కూల్ యాజమాన్యాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అభిలాష్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. జిల్లాలోని 126 స్కూళ్ల యాజమాన్యాల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఎన్నికైన కమిటీ పదవి కాలం రెండేళ్ల పాటు కొనసాగుతుంది. సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా డి.వీరేందర్‌రెడ్డి, కోశాధికారిగా వి.ప్రకాష్‌రావు, సంయుక్త కార్యదర్శిగా అగ్గనూరు కిరణ్‌కుమార్ కూడా ఎన్నికైనారు. జిల్లా అధ్యక్ష పదవిని వికారాబాద్‌కు కేటాయించి ప్రధాన కార్యదర్శి పదవి తాండూరు నుంచి ఎన్నుకున్నారు. జిల్లాలో 126 స్కూళ్లలో యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెంకట్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి తెలిపారు. అనునిత్యం సమస్యలతో సతమతమవుతున్నామని చెప్పారు. పేద విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో వృత్తిని ఎంచుకున్నామని తెలిపారు. విధి నిర్వహణలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటున్నామని చెప్పారు. అయినప్పటికీ వాటిని అధిగమిస్తామని స్పష్టం చేశారు. యాజమాన్యాలంతా ఏకతాటిపైనే ఉన్నాయని అభిలాష్‌రెడ్డి తెలిపారు.



వెంకట్‌రెడ్డి



అభిలాష్‌రెడ్డి

## సిపిఐ బస్సు జాతను విజయవంతం చేయాలి

**సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్‌కుమార్**

**కొడంగల్,నవంబరు 17, ప్రభాతవార్త :** సిపిఐ బస్సు జాతను విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్‌కుమార్ పిలుపునిచ్చారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటాలు,త్యాగాలను నేటి యువ తరానికి గుర్తు చేసుకోవడం కోసం ఈనెల గద్వాల జిల్లా కేంద్రంలో ప్రారంభమైన బస్సుజాత మంగళవారం ఉదయం 10గంటలకు వికారాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని తెలిపారు.ఇందుకుగాను పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు చేరుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక,విద్యార్థి ,రైతు,మహిళ,వ్యవసాయ కార్మిక,యువజన తదితర అనేక ప్రజా సంఘాలను నిర్మించి ఆయా వర్గాల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహించిందని తెలిపారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3 వేల గ్రామాల్లో భూస్వాములు,దొరల ఆగడాల నుండి విముక్తి కల్పించి భూమిలేని నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన మహోన్నత చరిత్ర కలిగిన పార్టీ అని గుర్తు చేశారు.100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభలో మండల పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



సురేష్‌కుమార్

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు**

**కుల్కచర్ల, నవంబరు 17 ప్రభాతవార్త:** మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని డిసిసిబి జిల్లా డైరెక్టర్ పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య,డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఆయా గ్రామాలకు చెందిన మత్స్యకారులకు మండల ముదిరాజ్ నాయకులతో జిల్లా అధికారులు మత్స్య శాఖ ఎడి వెంకటేష్ చేపపిల్లలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాటా డుతూ..చేపలు వ్యాపారం ద్వారా మత్స్యకారులు వ్యాపారులుగా ఎదగాలని అన్నారు. మత్స్య సంపద అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ నాయక్, బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు, మండల బిజెపి అధ్యక్షులు గుడాల



చెరువులో చేపపిల్లలను వదులుతున్న నాయకులు, అధికారులు

వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ముదిరాజ్ సినియర్ నాయకులు కాటన్‌పల్లి ఆంజిలయ్య, కృష్ణయ్య, బసయ్య, ఆనందం, ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఈర్లపల్లిలో ఘనంగా సహస్ర కలశాభిషేకం



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్త గౌడంపల్లి విజయ్‌కుమార్ దంపతులు

**దౌల్తాబాద్, నవంబరు 17 ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో కార్తీకమాసమైన చివరి సోమవారం శ్రీ విజయేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా సహస్ర కలశాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, మాజీ ఎంపిపి గౌడంపల్లి విజయ్‌కుమార్ మాట్లాడుతూ...లోక కళ్యాణార్థమైన విజయేశ్వరస్వామి దేవాలయంలోని శివలింగానికి సహస్ర కలశాభిషేకం చేయడం జరిగిందని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు, ధన ధాన్యాలు సమృద్ధిగా చేకూరాలని స్వామి వారి కృప ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అభిషేకం నిర్వహించడం జరిగిందన్నారు. కార్తీకమాసంలో ఈ అభిషేకంలో పాల్గొని ఆలయంలో దీపాలు వెలిగిస్తే ఎంతో పుణ్యం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రావు, వెంకట్‌రెడ్డి, శరణయ్య, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, భక్తులు ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

# నందీశ్వరాలయంలో అన్నాభిషేకం

**యాచారం, నవంబరు 17 ప్రభాతవార్త:** కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి నందీశ్వరాలయంలో ఘనంగా అన్నపూజ అభిషేకం అర్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు విచ్చేసి దీపారాధన, ప్రత్యేక పూజ కార్యక్రమాలు పాల్గొన్నారు. పూజానంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

నందీశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



# క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు ఉల్లాసాన్ని కలిగిస్తాయి..



క్షేత్ర పర్యటనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

**దుద్యాల్, నవంబరు 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుదురుమల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ు ఉపాధ్యాయులు ఒకరోజు క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లారు. దగ్గరలోని పంట పొలాలు, చెరువులు దగ్గరికి వెళ్లి విద్యార్థులకు చూయించడం ద్వారా బోధన అంశాల పట్ల ప్రత్యక్ష అ నుభూతిని కలిగించగలిగామన్నారు. ముఖ్యంగా వ్యవసాయ దారులు పంటల ు సాగు చేసే విధానంలో భాగంగా వరి నాటు నుండి ధాన్యం రాశి చేసే వరకు అవలంబించే పద్ధతుల ు వివరించడం జరిగిందన్నారు. అలాగే చెరుకుని ఎలా పండిస్తారు.. చెరుకు వాణిజ్య పంటగా వ్యవసాయదారులు ఎందుకు ఎ న్నుకుంటారని రైతులతో విద్యార్థులని మాట్లాడించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు వేణుగోపాల్, శ్రీనివాసులు, తిరుపతి, మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వెన్నుదన్నుగా సహకార సంఘాలు

**-చైర్మెన్ సత్యనారాయణ రెడ్డి**

**ధారూరు, నవంబరు 17 ప్రభాతవార్త:** ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ధారూర్ పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా సహకార జెండా ను ఎగురవేసి సహకార గేయాన్ని ఆలపించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి మెరుగైన సమాజ నిర్మాణంలో సహకార సంస్థల ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోపరేటివ్ యూనియన్ సభ్యులు అన్నపూర్ణ, సురేఖ రాణి, వల్లి శ్రీవిద్యా, సంగీత, పరిమళ దేవి, హరిదాసు పల్లి పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, సీఈవో నరసింహులు,రవీందర్, డైరెక్టర్ సుధాకర్ గౌడ్,గోపాల్ రెడ్డి, మోఇజ్ ఖురేషి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

# నోరు తెరిచిన మాన్యువల్..

**...మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం**

**....ప్రమాదపు అంచున విద్యార్థులు**

**నందిగామ, నవంబరు 17 ప్రభాతవార్త:** నందిగామ మండలం సిడితండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తాటిగడ్డతండ బస్టాండ్ ముఖ ద్వారంలో మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం నిర్మించిన మాన్యువల్ పై ఎలాంటి పైకప్పు వేయకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందోనని గిరిజనంలో అయోమయ స్థితి నెలకొంది. ప్రతిరోజు చిన్నారి బాలబాలికల నుండి కళాశాల విద్యార్థుల వరకు ఈ ప్రదేశం వద్ద బస్సుల కోసం నిలబడి రాకపోకలు సాగిస్తారు. కొందరు నిరీక్షి ంచే సాహసం చేయలేక ఈ మ్యానువల్ పై కూర్చుంటారు. బరువు గల వస్తువులు బ్యాగులు, సంచులు పెడుతుంటారు. మరి కొంతమంది చిన్నారులు బస్సు కోసం వేచి చూస్తూ తోటి స్నేహితులతో ఆడుకుంటూ ఉంటారు. సుమారు 10 ఫీట్ల లోతు గల ఈ మ్యానువల్ లో ప్రమాదవశాత్తు పడితే పర్యవసానం ఎలా ఉంటుందో చెప్పనక్కర్లేదు. గతంలో పంచాయతీ సిబ్బంది పలుమార్లు మిషన్ భగీరథ అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రమాదాలు జరగకముందే సంబంధిత శాఖ అధికారులు మూత లేని మ్యానువల్ పైకప్పు వేయాలని



తాటిగడ్డ తండా వద్ద ప్రమాదకరమైన మూతలేని మాన్యువల్ దృశ్యాలు.





ఉత్తర్వులు జారీ చేస్తున్న ఆర్ కృష్ణయ్య

# యాదవ సంఘం



యాదవ సంఘం నూతన కమిటీ సభ్యులు

## సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

**ఉనిగొర్ల నర్సింగ్ యాదవ్**

**మేడ్చల్, నవంబరు 17 ప్రభాతవార్త:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో యాదవ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అధ్యక్షుడుగా అధ్యక్షుడిగా ఉనిగొర్ల నర్సింగ్ యాదవ్, ఉపాధ్యక్షుడుగా అనిల్ యాదవ్, సెక్రటరీగా సంపత్ యాదవ్, జాయింట్ సెక్రటరీగా మురళీ యాదవ్, ట్రెజరర్‌గా పెంజర్ల మహేష్ యాదవ్, కమిటీ సభ్యులుగా మోహన్ యాదవ్, ప్రశాంత్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గోపాల్ యాదవ్, నాగేష్ యాదవ్, చంద్రయ్య యాదవ్, నాగమల్లయ్య యాదవ్, శంకరయ్య యాదవ్, రాము యాదవ్, సురేష్ యాదవ్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వ్యాధుల పరిస్థితులపై మెడిసిటిలో ప్రత్యేక చర్చా కార్యక్రమం



మెడిసిటి వైద్య కళాశాలలో నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న కంటి వైద్య నిపుణులు

**మేడ్చల్, నవంబరు 17 ప్రభాతవార్త:** ఎల్లంపేట మున్సిపాలిటీలోని ఘన్‌పూర్‌లో గల మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో కంటి వ్యాధుల ప్రస్తుత పరిస్థితులపై సోమవారం ప్రత్యేక చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ డా. గుల్లపల్లి నాగేశ్వర రావు, వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు, యల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి – అమెరికాలో ప్రసిద్ధి గడించిన కంటి నిపుణులు, పరిశోధకులు, విశ్వవిద్యాలయ డీన్‌గా నియమితులైన తొలి భారతీయుడు డా. నర్సింగ రావు, యల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి చెందిన డా. పద్మజా కుమార్ రాణి, అలాగే షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు డా. మధు కె మోహన్ పాల్గొన్నారు.ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, అధ్యక్షులు, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ స్వాగతం పలికిన ఈ సమావేశంలో, మెడిసిటీ వైద్య కళాశాల మరియు యల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కలిసి పనిచేస్తే ఆప్తమాలజీ విభాగం మరింత ఉన్నతంగా అభివృద్ధి అవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. యల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి అందించే సాంకేతిక సహకారంతో మెడిసిటీలోని కంటి విభాగాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం కొనసాగుతుందని తెలిపారు.కంటిచికిత్సలో ఆధునిక పద్ధతులు, డయాబెటిస్ కారణంగా చూపుపైపడే ప్రభావం, అలాగే వైద్యరంగంలో కృత్రిమ మేధస్సు వినియోగంపై విస్తృతంగా చర్చించారు. కృత్రిమ మేధస్సు నమూనాలు విదేశీ పరిస్థితుల ఆధారంగా ఉన్నందున వాటిని స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని, మానవ మేధస్సు స్థానాన్ని ఏ కృత్రిమ వ్యవస్థ పూర్తిగా భర్తీ చేయలేదని వక్తలు స్పష్టం చేశారు.కార్యక్రమంలో మెడిసిటి ప్రిన్సిపల్ డా. దేవేంద్ర సింగ్ నేగి, వైస్ ప్రిన్సిపల్ డా. శైలేంద్ర, కంటి విభాగం విభాగాధిపతి డా. వై. జయశాంతి లత, అధ్యాపకులు డా. యస్. స్రవంతి, డా. రత్నకుమారి, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.




నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ గ్రామ కమిటీ

## టేకులపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మోమిన్‌పేట్, నవంబరు 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ సూచనలతో టేకులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీల ు ఏకగ్రీవంగా ఎ న్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కమ్మరి మహేందర్ చారి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, మన్మోహన్ గౌడ్, మైబుబలీ, మాజీ ఎంపిటిసి భాస్కర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నిర్వహించడం జరిగింది. ఇందులో గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు గా కుమార్, ప్రధాన కార్యదర్శి గా మన్నె వెంకటేశం, బి.సి.సెల్ అధ్యక్షులు అంజయ్య గౌడ్, ఎస్.సి.సెల్ అధ్యక్షులు డప్పు మల్లేశం, మైనార్టీ సెల్ అధ్యక్షులు గా రహమత్ అల్లి, ఎస్.టి.సెల్ అధ్యక్షులు గిరి సింగ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఫయాజ్, కిసాన్ సెల్ అధ్యక్షులు గా మద్దెల పల్లి నర్సింలు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎ న్నుకోవడం జరిగిందని తెలిపారు. ఇందులో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పురుషోత్తం రెడ్డి, నాజిం, నరేందర్ గౌడ్, అరవింద్ గౌడ్, పర్మయ్య, జాఫర్ సాబ్, సిరాజ్, ఇబ్రాహీం, తాజ్, ఇక్బాల్, ప్రభు,ప్రశాంత్, రమేశ్, సామెల్, మరియు పార్టీ కార్యకర్తలు, అభిమా ులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాల తరలింపు తగదు



కరపత్రాలను పంచుతున్న కెడిపి,జెఏసి నాయకులు

**కొడంగల్, నవంబరు 17 ప్రభాతవార్త:** మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలు ఇతర ప్రాంతాలకు తరలించడం సరికాదని కెడిపి,జేఏసీ కోకన్వీనర్‌లు గంటి సురేష్‌కుమార్,ఎర్రన్‌పల్లి శ్రీనివాస్,యు.రమేష్ బాబులు అన్నారు.కెడిపి,జేఏసీ అధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రజల అభినప్రాయాలు తెలుసుకునేందుకు పట్టణంలోని కాలనీల్లో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రజాభిప్రాయం సేకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల,గురుకుల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంబించిన రాష్ట్ర ప్రభుత్వం మరోచోటుకు తరలించడం కొడంగల్ ప్రజలను అవమానించినట్లే అవుతుందన్నారు .ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విధంగా ప్రణాళికలు మార్చుకోవడం సరికాదన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి పునరాలోచించి శంకుస్థాపన చేసిన చోటనే పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాసాని వెంకటయ్య,బస్వరాజ్,వికార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ "బిసి జనసేన"కు గ్రీన్ సిగ్నల్

**బిసి జనసేన జాతీయ అధ్యక్షుడిగా కత్తి చంద్రశేఖరప్ప**

**బిసిసంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు ఆర్ కృష్ణయ్య ఉత్తర్వులు జారీ**

**షాద్‌నగర్, నవంబరు 17, ప్రభాతవార్త :** షాద్ నగర్ నియోజకవర్గ 'బిసి జనసేన" ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. బీసీ జనసేన ఏర్పాటు కోసం జాతీయ అధ్యక్షుడిగా పేరును బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. షాద్ నగర్ కు చెందిన బీసీ నేత కత్తి చంద్రశేఖర అప్పను బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడిగా నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకుల ఆధ్వర్యంలో హైదరాబాద్ విద్యానగర్‌లో జాతీయ బీసీ జనసేనను నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. హైద్రాబాద్ విద్యానగర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య మరియు బీసీ యువ నాయకుడు డా. అరుణ్ బాబు సంఘాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ జనసేన జాతీయ అధ్యక్షులుగా కె. చంద్రశేఖర్ ని నియమిస్తూ ఆర్. కృష్ణయ్య అనుమతి పత్రం అందజేశారు. ఈ నూతన వేదిక ద్వారా దేశవ్యాప్తంగా బీసీ వర్గాల సమస్యలు, హక్కులు, అవకాశాల కోసం ఒక బలమైన ఉద్యమం ప్రారంభమవుతున్నదని నాయకులు పేర్కొన్నారు. బీసీల హక్కుల కోసం, న్యాయపోరాటం కోసం నేను నిరంతరం శ్రమిస్తాను" అని నూతనంగా నియమితులైన జాతీయ అధ్యక్షులు కె. చంద్రశేఖర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కత్తి చంద్రశేఖర్, జమాల్పూర్ చందూలాల్, గడ్డమీది రమేష్, జువ్వ సుధాకర్, తంగడపల్లి శంకర్, మేకల వెంకటేష్, జూపల్లి చంద్రశేఖర్, ఆంజనేయులు, జక్కుల జలజ, స్రవంతి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఫోన్ చాలు..

..సమస్యలు చెప్పుకోవటానికి
జిల్లా కేంద్రానికి రావక్కర్లేదు
..ఎస్పి నారాయణరెడ్డి భరోసా
..డయల్ యువర్ ఎస్పి కార్యక్రమానికి శ్రీకారం



డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త :** పోలీసు శాఖ పరిధిలో ఉన్న సమస్యలేవైన ఉంటే నేరుగా ఎస్పీతో మాట్లాడాలని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి సూచించారు. సోమవారం డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, వారి సమస్యల ు తక్షణమే పరిష్కరించే దిశగా డయల్ యువర్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించిందని, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నుండి మొత్తం 26 ఫోన్ కాల్స్ వచ్చాయని ఎస్పీ తెలిపారు. వచ్చిన ఫిర్యాదుల్లో మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు, మాడిఫైడ్ సైలెన్సర్లతో కూడిన వాహనాల ద్వారా ఇబ్బందులు, అక్రమ ఇసుక రవాణా, అక్రమ ఎర్రమట్టి రవాణాకు సంబంధించిన ఫిర్యాదులు. భార్యాభర్తల మధ్య గొడవలు, వ్యక్తిగత సమస్యలు, పొలాలలోకి అక్రమంగా ప్రవేశించడం, మండల కేంద్రాలలో ట్రాఫిక్ సమస్యలు ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఫిర్యాదుల ు నమోదు చేయడానికి సుదూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారానే అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ప్రతి సోమవారం, ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు జిల్లా ఎస్పీ స్వయంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీని సంప్రదించడానికి 08416-255601 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆకస్మిక తనిఖీలు

-పరీక్షలకు సిద్ధం కావాలని
పదవ తరగతి చదివే విద్యార్థులకు హితవు
-విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం
అందించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.సోమవారం పట్టణంలోని గంగారం సాయిబాబా కాలనీలోని ప్రాథమిక పాఠశాల, కొత్తగడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, మధ్యాహ్నన భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం వంట చేయడం జరిగిందా లేదా అని పరిశీలించారు. వంటకి ఉపయోగించే వంట సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజు మె నూ ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టి ప్యానల్ పని విధానాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్ ని పరిశీలించి బియ్యం నాణ్యతను పరిశీలించారు. తాజా కూరగాయలతో విద్యార్థులకు భోజనం పెట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత అని, అందులో పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంత మంది ఉన్నారని స్కూల్ ప్రిన్సిపాల్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పదవ తరగతిలో అన్ని సబ్జెక్ట్ లలో ఎంత మేరకు పోర్షన్ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సాయంత్రం విద్యార్థులకి ప్రత్యేక తరగతులు చెప్తున్నారా, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ కూడా ఇప్పటి నుండే పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రేణుకాదేవి, ఎంఈఓ బాబు సింగ్, సంబంధిత తదితరులు ఉన్నారు.

# బడిలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి

ఎంపిడిఓ సృజన సాహిత్య



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీఓ సృజన సాహిత్య

**మోమిన్‌పేట్, నవంబరు 17, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మధ్యాహ్నా భోజనం సమయానికి నాణ్యమైన ఆహారం అందించాలని ఎంపిడిఓ సృజన సాహిత్య సూచించారు. సోమవారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నా భోజనాన్ని ఎంఇఓ మల్లేశం, ఎంపీడీఓ లు సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్నా భోజన పథకం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించి విడుదల చేస్తున్నారని గుర్తు చేశారు. మధ్యాహ్నా భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ యాదగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శి విద్యార్థి ులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదుల ు సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల ు అదనపు కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుదీర్, డీఆర్ఓ మంగీ లాల్, ఆర్డీఓ వాసుచంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదుల ు పెండింగ్‌లో ఉంచకుండా సమస్యల ు సత్వరమే పరిష్కరించాలని అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా

# విద్యార్థులకు విద్యతో పాటు ఆటలపోటీలు క్రమశిక్షణ నేర్పించాలి

తహసిల్దార్ గోవిందమ్మ

**దోమ, నవంబరు 17, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనంను అందించాలని దోమ తహసిల్దార్ గోవిందమ్మ అన్నారు.సోమవారం నాడు ఎంఇఓ వెంకట్‌తో కలిసిదోమ మండల పరిధిలోని బోంపల్లి,బాస్పల్లి గ్రామాలలోని ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యా సామార్థ్యాలను పెంచివిద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు తగు కృషి చేయాలని కోరారు.విద్యార్థులకు ప్రభుత్వం నుండి అందిస్తున్న మధ్యాహ్నాభోజనం వస్తువులు ఎప్పటికప్పుడు పరిశీలించి వండివడ్డించాలని వంట నిర్వహకులకు ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

మండలములోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు విద్యాతో పాటు ఆటలపోటీలు క్రమశిక్షణ నేర్పించాలని అన్నారు.అనంతరంబోంపల్లి పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ డిజిటల్ తరగతులను పరిశీలించారు.బాస్పల్లి బోంపల్లి పాఠశాలలో వంటగదులను,తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల చదువుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమములో ఎంఇఓ వెంకట్,ప్రదానోపాధ్యాయులు షఫీ,రాములు,సిఆర్‌పివెంకటేశ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మతమార్పిడి నిరోధక చట్టాన్ని తీసుకురావాలి

..కిడ్నాప్ హత్య పెట్రోల్ పోసి నిప్పటించడం
సభ్య సమాజానికి సిగ్గుచేటు
..ఎర్ర రాజశేఖర్‌ను హత్య చేసిన
హంతకులను కఠినంగా శిక్షించాలి
..సైబరాబాద్ కమిషనర్, జిల్లా కలెక్టర్
సందర్శించాలి..
..సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీబాధిత
కుటుంబాన్ని పరామర్శ



ఎల్లంపల్లిలో పర్యటిస్తున్న జాన్ వెస్లీ

**షాద్‌నగర్, నవంబరు 17, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందినదళిత యువకుడు ఎర్ర చంద్ర శేఖర్ ప్రేమ వివాహం చేసుకున్నాడని అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్ ను కిడ్నాప్ చేసి హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టిన వధువు తండ్రి కావలి వెంకటేష్ పాత్రధారులు సూత్రధారులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్ర పోలీసు ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు . సోమవారం నాడు ఆయన షాద్ నగర్ నియోజక వర్గం ఎల్లంపల్లి గ్రామములో ఎర్ర రాజశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ గత నెల రోజుల క్రిందట ఎర్ర రాజశేఖర్ భవాని ప్రేమించుకుని చట్టబద్ధంగా మేజర్లు కావడంతో వివాహం చేసుకున్నారని దీనిని జీర్ణించుకోలేని వధువు తండ్రి కావలి వెంకటేష్ మొయినాబాద్ పోలీసుల సహాయంతో పోలీస్ స్టేషన్లోని ఎర్ర చంద్రశేఖర్ తండ్రిపై అన్న జగన్ పై దాడి చేశాడని చెప్పారు ఆరోజు పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని పోలీసులు సైతం కొట్టారని అదే అలుసుగా తీసుకున్న కావలి వెంకటేష్ ఈ కులాంతర వివాహానికి ఎర్ర రాజశేఖర్ పూర్తిగా సహకరించాడనే ఉద్దేశంతో మాటుగాసి మాట్లాడుకుందాం రా అని పిలిచి నవాబుపేట ఏరియాలో విపరీతంగా కొట్టి హత్య చేసి సజీవ దహనం చేయటం మానవ మృగాలుగా క్రూర హత్యకు పాల్పడ్డారని చెప్పారు రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు 142 కు చేరుకున్నాయని పోలీసుల యొక్క నిరక్ష ్యం పోలీసులు చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల జరుగుతున్న వరుస కుల దురహంకార హత్యల్లో భాగమేనని చెప్పారు కుల దురహంకారంతో మానవ మృగాలుగా ప్రవర్తిస్తూ నవ యువకులను బలి తీసుకుంటున్నారని చెప్పారు ఇటీవల కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కోడలునీ మామ హత్య చేయటం, షాద్ నగర్ లో అన్నను హత్య చేయటం దారుణమన్నారు. ఈ కుల దురహంకార హత్యలను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షి స్తుందన్నారు కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయడం లేదన్నారు. ఈ హత్యలో కేవలం వధువు తండ్రి ఒక్కడే కాదని ఈ హత్య వెనుక అనేకమంది ఉన్నారని చెప్పారు ఇలాంటి కుల దురాహంకారులను కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు ఇప్పటికైనా పోలీసులు తమ ప్రవర్తన మార్చుకొని చట్టబద్ధంగా మేజర్లైన ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు పోలీసుల రక్షణ వైఫల్యం కారణంగా జరుగుతున్న హత్యలను నివారించాలని చెప్పారు ముందర నుంచి మేజర్ అయిన ప్రతి యువతి యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకుని స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందన్నారు దానిని ఎలా ఉల్లంఘిస్తారని చెప్పారు రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని డిమాండ్ చేశారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలన్నారు రాజశేఖర్ జీవిత సహచరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కిడ్నాప్ కేసు మాత్రమే కాకుండా హత్యానేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు . కుల దురహంకార హత్యలు జరిగినప్పుడు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం వల్ల ఈ హత్యలు పెట్రేగిపోతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తీగల సాగర్ జయలక్ష్మి ్మ, స్కైలాబ్ బాబు, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, నరసింహ, షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు, పార్టీ నాయకులు శ్రీనునాయక్, బిస సాయిబాబు, కొంగరి నర్సింలు, శ్రీకాంత్, ఈశ్వర్ నాయక్, బేరి శ్రీనివాస్,



మీడియాతో మాట్లాడుతున్న జాన్ వెస్లీ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదారుస్తున్న జాన్ వెస్లీ

# అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలు భేష్



మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సోమలింగం

పాఠశాలలో మధ్యాహ్నా భోజనం పరిశీలన

**చౌడపూర్, నవంబరు 17, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నా భోజన నాణ్యతను మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సోమలింగం మరికల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిశీలించారు. సోమవారం మధ్యాహ్నా భోజన పథకం పర్యవేక్షణలో భాగంగా అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న భోజనాన్ని తహసిల్దార్, ఎంపీడీవో అధికారులు పరిశీలించారు. సోమవారం విద్యార్థులకు బగారా రైస్ , మూంగ్ దాల్ తడ్కా , స్వీట్ పొంగలిని నిర్వాహకులు పంపిణీ చేశారని, భోజనం నాణ్యత, రుచిని పరిశిలించి , ఫౌండేషన్ సేవలను అభినందించారు.. నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు వేడిగా అందించాలని నిర్వాహకులకు తెలిపారు .

## బస్సు ప్రమాదంలో గాయపడిన వారికి స్పీకర్ ఆర్థిక సహాయం



బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న నాయకులు

**ధారూరు, నవంబరు 17 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మిర్జాగూడ సమీపంలో బస్సు, టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం స్థానిక నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మాన్సింగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గాయపడిన కేరెల్లి గ్రామానికి చెందిన అంపల్లి జయసుధ రూ.50 వేలు, ధారూర్ చెందిన నందిని రూ.25 వేలు, కొండాపూర్ కుర్ద్ చెందిన యశ్వంత్ రెడ్డి కి రూ.25 వేలు నగదును ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, బుజ్జయ్య, బాబా ఖాన్, రాజేందర్, ఖంసాబ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ల పంపిణీ ..



అందజేస్తున్న దృశ్యం

**శంకర్‌పల్లి, నవంబరు 17 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ హైదరాబాద్ హోప్ వ్యవస్థాపక విజయ్ కుమార్ సహకారంతో సోమవారం షాబాద్ లో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. సంస్థ కృషితో మహిళలకు అందజేస్తున్న కుట్టు మిషన్లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు మల్లికార్జున్, షఫీ, రమాదేవి, అడ్డూ, అశోక్, తదితరులు



అంతిరెడ్డిగూడ లో పిల్లర్ల వరకు లేచిన పాఠశాల నిర్మాణ పనులు.

## అంతిరెడ్డిగూడెంలో...
## చక చక సాగుతున్న పాఠశాల నిర్మాణ పనులు

**నందిగామ, నవంబరు 17 ప్రభాతవార్త:** నందిగామ మండలం అంతిరెడ్డి గూడ గ్రామపంచాయతీలో ప్రాథమికోన్నత పాఠశాల నిర్మాణ పనులు చక చక సాగుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలను షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక నిధులను కేటాయించి పాఠశాల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది లోగా నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు అన్ని మోలిక వసతులతో కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నారు.



దీక్షలో కూర్చున్న బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు..

**శంకర్‌పల్లి, నవంబరు 17 ప్రభాతవార్త:** మేమెంతో మాకు అంతా వాట రిజర్వేషన్లలో కల్పించాలని డిమాండ్ చేస్తే షాబాద్ మండలంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారంతో 37వ రోజుకు చేరుకున్నాయి.

ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ కల్పిస్తున్నామని ఆయా పార్టీల నాయకుడు చెబుతున్నారే కానీ చట్టబద్ధంగా అమలు చేసేలా ఎవరు కృషి చేయడం లేదన్నారు.

స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కావాలని అన్నారు. దీక్షల్లో బీసీ సాధన సమితి సభ్యులు తమ్మలి రవీందర్ రాపోలు నర్సింలు జడల రాజేందర్, చందనవెల్లి గ్రామ సోదరులు గోపాలు రామచంద్రయ్య రాజమల్లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్ రమేష్ యాదవ్ రాము గౌరీశ్వర్ చంద్రయ్య వెంకట్ యాదవ్ హర్షవేది శ్రీకరప్ప గణేష్ గౌడ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్టుపై రంపపు కాటు

## విద్యుత్ తీగలకు అడ్డొచ్చిందని నిర్దాక్షణీయంగా నరికివేత
## నర్సప్పగూడ రహదారిపై ఘటన

**నందిగామ, నవంబరు 17 ప్రభాతవార్త:** పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు అని.. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని .. ఓ పక్క అధికారులు.. మరో ప్రక్క ప్రజాప్రతినిధులు ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ఉంటారు. హరితహారం లో భాగంగా విద్యుత్ తీగల కింద మొక్కలు నాటి ..అవి ఏపుగా పెరిగిన అనంతరం వాటిని కొట్టేస్తుంటారు. అసలు పెట్టుడెందుకు కొట్టుడు ఎందుకు..? ప్రజాధనం దుర్వినియోగం కాదా..? జనం ప్రశ్నిస్తున్నారు. మానవ మనుగడకు మొక్కలు జీవనాధారం కాదా..? నందిగామ మండలం నర్సప్పగూడ నుండి చేగూరు వెళ్లే దారిలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై మెండే చంద్రయ్యను ఆరతీయగా కరెంటు తీగలకు అడ్డు వస్తుందని కొట్టి వేస్తున్నానని చంద్రయ్య చెప్పారు.రహదారిపై చెట్టు నరికి వేయడంతో వచ్చి పోయే వాహనదారులకు అరగంటసేపు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యాయి. బాటసారులకు నీడ.. ప్రాణ వాయువు నుంచి చెట్లను నరికితే భవిష్యత్తులో మానవ మనగడ ఇక ప్రశ్నార్థకమే.



నర్సప్పగూడ నుండి చేగూరు వెళ్లే దారిలో నరికిన చెట్టు